విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ నిర్ణయము కొరకు ది.07-07-2011న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.

1/416- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఈ దిగువ తెలిపిన కాంప్లెక్సులలో ఖాళీగా వున్న షాపులను భర్తీ చేయుటకు గాను టెండరు-కం-ఓపెన్ ఆక్షను నోటీసు ది.4-3-2011 తేదీన ఈనాడు దినపత్రికలో ప్రచురించడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.18-3-2011న సాయంత్రము గం.4.00లకు ఎస్టేట్ ఆఫీసరు i/c.,గారి సమక్షమున బహిరంగ వేలము నిర్వహించబడినది. కాంప్లెక్సుల వారీగా వివిధ షాపులకు అందిన టెండరులను పరిశీలించిన పిదప పోటీ వున్న షాపులకు బహిరంగ వేలము గుడ్‌విల్ పై నిర్వహించబడినది. టెండరుదారులు సీల్డు టెండర్ల నందు మరియు బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తము ఆఫరు చేసిన వారి వివరములు ఈ క్రింది స్టేట్‌మెంట్ నందు చూపడమైనది.

| S. No. | Shop No. | Shop Extent in Sq.Ft. | Rent per month | Name of the highest bidder Sarvasri: | Good will fixed by the office Rs. | Good will offered by the tende-rer Rs. | Remarks |
|---|---|---|---|---|---|---|---|
| | **Bhavanipuram Shopping Compelx:** | | | | | | |
| 1 | 39 | 154 | 1020 | Y.V.Murali Krishna | 1500 | 22000 | Goodwill offered in open auction |
| 2 | 52 | 158 | 1670 | B.Bhaskara Rao | 1500 | 17000 | Goodwill offered in open auction |
| 3 | 54 | 158 | 1670 | R.Satyanarayana | 1500 | 3500 | Single Tender (inner side shop) |
| | **Gandhiji Mini Cloth Market:** | | | | | | |
| 4 | 5 | 48 | 869 | P.Venu Gopal | 1500 | 40000 | Goodwill offered in open auction |
| 5 | 40 | 48 | 869 | Sk.Mahaboob Jani | 1500 | 15000 | Goodwill offered in open auction |
| | **New K.G.Market:** | | | | | | |
| 6 | FF1 | 95.96 | 938 | Pattan Yasin Khan | 25000 | 265000 | Goodwill offered in open auction |
| 7 | B42 | 87.14 | 1333 | M.Veera Babu | 25000 | 109999 | Goodwill offered in sealed tender |
| | **Old K.G.Market:** | | | | | | |
| 8 | SB34B | 325 | 2275 | Y.Krishna Mohana Reddy | 25000 | 157000 | Goodwill offered in open auction |
| | **Hanumantharaya Fish Market:** | | | | | | |
| 9 | 220 | 73 | 365 | K.V.Ramana Rao | 8000 | 8500 | Goodwill offered in sealed tender |

పై తెల్పిన స్టేట్‌మెంటులోని టెండరుదారులను బ్యాలెన్స్ గుడ్ విల్ మరియు 6 నెలల అద్దె సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించవలసినదిగా నోటీసులు జారీ చేయబడినవి. ఆర్థిక సంవత్సరము ముగింపు కారణమున రెవిన్యూ కలెక్షన్స్ నిమిత్తం ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగాను, పైన తెలిపిన టెండరులపై తగు నిర్ణయము తీసుకొనవలసినదిగాను మరియు సదరు షాపులను స్వాధీనము చేసిన తేదీ నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరగా స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.323, తేది. 5-5-2011 నందు "వాయిదా వేయుచూ 12 సం.ముల పైబడి రెన్యూవల్ చేయుటకు గల కారణములతో సమావేశము నందు ప్రవేశ పెట్టవలసినదిగా" తీర్మానించియున్నారు.

ఈ విషయములో స్థాయీ సంఘము వారి దృష్టికి తీసుకొనివచ్చు విషయమేమనగా ఈ ఫైల్ లీజు రెన్యూవల్స్‌కి సంబంధించినది కాదు మరియు పైన తెలిపిన వివిధ కాంప్లెక్సులలోని ఖాళీ షాపులను భర్తీ చేయుటకు బహిరంగ వేలము నిర్వహించబడి హెచ్చు మొత్తము గుడ్‌విల్ ఆఫరు చేసిన టెండరుదారులకు సదరు షాపులను కేటాయించబడియుండి, స్థాయీ సంఘము వారి అనుమతి కోరడమైనది. గుడ్‌విల్ మరియు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించవలసినదిగా పై తెలిపిన టెండరుదారులకు నోటీసులు జారీ చేయబడియుండి, సదరు మొత్తములు చెల్లించిన టెండరుదారులకు షాపులను స్వాధీనము చేయుట జరిగినది. ఆఫీసు వారు తీసుకున్న చర్యను H.M.C Act 148 ప్రకారము స్థాయీ సంఘము వారి

అనుమతి పొందవలసియున్నది. ఖాళీ షాపులను లీజుకిచ్చుటకు కూడా స్థాయీ సంఘము వారి అనుమతి పొందవలసియున్నది.

కావున పైన తెలిపిన టెండరులపై ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగాను మరియు సదరు షాపులను స్వాధీనము చేసిన తేదీ నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (N1-105837/2011)

2/417- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో నీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసులు నిర్వహణ కొరకు ఈ క్రింది తెలిపిన విధముగా కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుకొనుచున్నాము.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | కాంట్రాక్టు లేబరు | ప్రస్తుత SSR ప్రకారము రేటు రోజునకు Rs. Ps. | అంచనా మొత్తము Rs. |
|---|---|---|---|---|---|
| 1 | III | వాటర్ సప్లై, యు.జి.డి. (అన్‌స్కిల్డ్) | 125 | 274.40 | 32,24,200.00 |
| 2 | | కంప్యూటర్ ఆపరేటర్ (అన్-స్కిల్డ్) | 1 | 274.40 | 25,794.00 |
| 3 | | ఎలక్ట్రీషియన్స్ (స్కిల్డ్) | 11 | 361.20 | 3,73,481.00 |
| 4 | | వాటర్ సప్లై, యు.జి.డి. (సెమీ స్కిల్డ్) | 43 | 331.80 | 13,41,136.00 |
| 5 | | కన్‌టిన్‌జెన్సీస్ | | | 5,390.00 |
| | | | 180 | Total Rs.: | 49,70,000.00 |

94 రోజులకు కావలసిన మొత్తము = రూ.49,70,000.00 = 49.70 లక్షలు

పైన తెలుపబడిన కాంట్రాక్టు లేబరుకు మంజూరు చేయబడిన కాల పరిమితి ది.19-6-2011తో ముగిసియున్నది. నీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనములు ది.20-06-2011 నుండి 94 రోజులకు షుమారు రూ. 49.70 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసుల నిర్వహణకు వ్యయము రూ.49.70 లక్షలు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.EE3-124109 / 2011).

3/418- విజయవాడ నగరపాలక సంస్థలోని వెహికల్ డిపోలో శ్రీ గండికోట వెంకటేశ్వర్లు మరియు గండికోట రంగారావులు డ్రైవర్లుగా పనిచేయునప్పుడు శ్రీమతి కోనా కృష్ణ కుమారి లాకప్ డెత్ కేసు నందు నిందితులై అరెస్టు కాబడినారు. తదుపరి సదరు కేసు నందు విచారణ తదుపరి గౌరవ సెషన్స్ జడ్జి, మహిళా కోర్టు, విజయవాడ వారు సదరు డ్రైవర్లను దోషులుగా నిర్ణయిస్తూ సెషన్స్ కేసు నెం.137/2000 నందు వారి ఇరువురకు జీవిత ఖైదు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసినారు.

అందు పై సదరు ఉద్యోగులపై చేయబడిన నేరారోపణలు ఋజువై, దోషిగా నిర్ధారించబడినందునను మరియు వారి ప్రవర్తన ఎ.పి.సి.యస్. ఉద్యోగ నియమావళి, 1964కు భిన్నముగా ఉన్నందున, వారికి ఎ.పి.సి.యస్. (సి.సి.ఎ.) రూల్సు, 1964లోని రూలు 25(i) ప్రకారము వారిని ఉద్యోగము నుండి భర్తరఫ్ చేస్తూ ది.07-02-2008న ఉత్తర్వులు జారీ చేయడమైనది. తదుపరి సదరు తొలగించబడిన ఇరువురు ఉద్యోగస్తులు హైకోర్టు నందు అప్పీలు దాఖలు చేయగా,

గౌరవ హైకోర్టు వారు క్రిమినల్ అప్పీలు నెం.1123/2007 నందు వారిని నిర్దోషులుగా నిర్ధారిస్తూ దిగువ కోర్టు ఉత్తర్వులను త్రోసిపుచ్చినారు.

అందుపై శ్రీ గండికోట వెంకటేశ్వర్లు మరియు శ్రీ గండికోట రంరారావులు గౌరవ హైకోర్టు వారు తమను నిర్దోషులుగా నిర్ధారిస్తూ తీర్పు వెలువరించినందున, తమను డ్రైవర్లుగా తిరిగి నియమించవలసినదిగా కోరినారు.

ప్రభుత్వ మెమో నెం.2598/65-2 (సర్వీసు-సి), తేది: 25-09-1965 నందు జారీచేసిన సూచనల ప్రకారము ఎవరేని ప్రభుత్వ ఉద్యోగి నేరారోపణలపై దోషిగా నిర్ధారించబడి, తదనుగుణంగా ఉద్యోగము నుండి భర్తరఫ్ చేయబడి తదుపరి సదరు దోషిత్వమును అప్పీలు కోర్టు త్రోసి పుచ్చిన సందర్భములో ఉద్యోగము నుండి భర్తరఫ్ చేసిన ఉత్తర్వులను సమీక్ష చేయవలయునని సూచించినారు.

అందుపై సి.ఆర్.ఎల్.ఏ. నెం.1123/07 నందు గౌరవ హైకోర్టు వారి తీర్పు మరియు పై తెలిపిన మెమో నందు ప్రభుత్వము వారు ఇచ్చిన సూచనల మేర శ్రీ గండికోట వెంకటేశ్వర్లు మరియు శ్రీ గండికోట రంరారావులను తిరిగి డ్రైవర్లుగా నియమించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారికి వ్రాసిన ప్రియాంబులు చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.13-20385/99)

4/419- విజయవాడ నగరములో ప్రబలుతున్న అంటు వ్యాధులు మరియు జ్వరాల దృష్ట్యాను మరియు నగరపాలక సంస్థలో బయోలజిస్టు పోస్టు చాలా కాలము నుండి ఖాళీగా వున్నందువలన మరియు బయోలజిస్టు పోస్టునకు ఆలస్యము అవుచున్న దృష్ట్యా నగరములో దోమల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకొనుటకు బయోలజిస్టు అత్యంత ముఖ్యమైనందువలన అనుభవము కలిగిన రిటైరు అయిన బయోలజిస్టు శ్రీ పి.వి.రామారావు, రిటైర్డు డిస్ట్రిక్ట్ మలేరియా ఆఫీసరు గారిని కాంట్రాక్ట్ పద్ధతిలో నెలకు రూ.25,000/-లు ఫిక్స్డ్ రెమ్యూనరేషన్ చెల్లించు ప్రాతిపదికన ది.5-2-2011 నుండి ది.4-05-2011 వరకు 89 రోజుల కాలమునకు కాంట్రాక్ట్ పద్ధతిపై ది.4-3-2011, నెం.235 గల స్థాయీ సంఘము వారి తీర్మానము నందు మంజూరు చేయబడినదనియు, పై కాంట్రాక్ట్ ది.04-05-2011 నాటితో ముగిసినందున మరియు ఇప్పటి వరకు రెగ్యులర్ బయోలజిస్ట్ నియామకము జరుగనందున, శ్రీ పి.వి.రామారావు, రిటైర్డు డిస్ట్రిక్ట్ మలేరియా ఆఫీసరు గారిని కాంట్రాక్ట్ పద్ధతిలో నెలకు రూ.25,000/-లు ఫిక్స్డ్ రెమ్యూనరేషన్ చెల్లించు ప్రాతిపదికన మరియొక 89 రోజుల కాలమునకు కాంట్రాక్ట్ ది.05-05-2011 నుండి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F1-165015 / 2010)

5/420- శ్రీ వి.కోటేశ్వర రావు, హెల్పర్ ది.22-01-2011న గల అర్జీ నందు తనకు ERCP and CBD Stenting, Laparoscopic Cholecystectomy వైద్యము నిమిత్తము ఆంధ్రా హాస్పిటల్స్, విజయవాడ నందు ఇన్‌పేషెంటుగా ది.20-11-2010 నుండి ది.29-11-2010 వరకు ట్రీట్‌మెంట్ చేయించుకొనందున సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.46,299/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారికి పంపగా, డైరక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు వారి యొక్క లేఖ L.Dis.No.7575(1)MA-F/2011, Dt.07-05-2011 ప్రకారము శ్రీ వి.కోటేశ్వర రావు, హెల్పర్‌కు మెడికల్ ఖర్చుల క్రింద నగరపాలక సంస్థ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.23,311/- చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం.అండ్ యఫ్. డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి సిఫార్సు చేసినారు.

డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు స్క్రుటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.23,311/-లను (ఇరవై మూడు వేల మూడు వందల పదకొండు రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ వి.కోటేశ్వర రావు, హెల్పర్, నగర పాలక సంస్థ గారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C5-103161/2011).

6/421- శ్రీ కె.కొండలరావు, ట్యాపు ఇన్స్పెక్టరు ది.27-01-2011న గల అర్జీ నందు తనకు Pneumothorax వైద్యము నిమిత్తము ఆంధ్రా హాస్పిటల్స్, విజయవాడ నందు ఇన్‌పేషెంటుగా ది.21-11-2010 నుండి ది.02-12-2010 వరకు ట్రీట్‌మెంట్ చేయించుకొన్నందున సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.68,827/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారికి పంపగా, డైరక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు వారి యొక్క లేఖ L.Dis.No.8787(1)MA-F/2011, Dt.07-05-2011 ప్రకారము శ్రీ కె.కొండలరావు, ట్యాపు ఇన్స్పెక్టరుకు మెడికల్ ఖర్చుల క్రింద నగరపాలక సంస్థ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.53,547/- చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం.అండ్ యఫ్. డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి సిఫార్సు చేసినారు.

డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు స్క్రుటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.53,547/-లను (యాభై మూడు వేల ఐదు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ కె.కొండలరావు, ట్యాపు ఇన్స్పెక్టరు, నగర పాలక సంస్థ గారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C5-103798/2011).

7/422- శ్రీ పి.సత్యకుమార్, బిల్లు కలెక్టరు తన అర్జీ ది.23-03-2011 నందు ది.02-02-2011 నుండి ది.03-02-2011 వరకు మరియు 03-03-2011 నుండి ది.04-03-2011 వరకు ట్రీట్‌మెంటు నిమిత్తము ఆంధ్రా హాస్పిటల్స్, విజయవాడ నందు ఇన్‌పేషెంటుగా చేరి Treatment for Meatastatic Carcinoma Lung అను ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.49,167/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రుటినీ నిమిత్తము డైరెక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారికి పంపగా, వారి యొక్క లేఖ L.Dis. No.19339(1)M.A.-B/2011, తేది:15-06-2011 నందు శ్రీ పి.సత్యకుమార్, బిల్లు కలెక్టరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.44,250/-లను ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు - 1972 రీడ్ విత్ జి.ఓ. యం.యస్. నెం.74, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (కె1) డిపార్టుమెంట్, ది.15-3-2005, జి.ఓ.యం.యస్. నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (కె1) డిపార్టుమెంట్, ది.11-5-2006, జి.ఓ.యం.యస్. నెం.105, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (కె1) డిపార్టుమెంట్, ది.9-4-2007ల ననుసరించి సిఫార్సు చేసినారు.

ది డైరెక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.44,250/-లను (నలుబది నాలుగు వేల రెండు వందల యాబది రూపాయలు మాత్రమే) మెడికల్ రియింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ పి.సత్యకుమార్, బిల్లు కలెక్టరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C7-113477 / 2011).

8/423- నగరపాలక సంస్థలో పనిచేయుచున్న శ్రీ కె.వెంకట రమణ, సీనియర్ అసిస్టెంటు ది.8-03-2011న అర్జీ నందు తన తల్లి శ్రీమతి కోవెలమూడి ప్రసూనాంబకు అన్‌సిమెంటెడ్ బైపొలార్ ప్రోస్తిసిస్ ఆపరేషన్ (Uncemented Biopolar Prosthesis) తేది: 18-02-2011నాడు శివాజీ ఆర్థోపెడిక్ మరియు ఫిజియోథెరపి సెంటరు, గుంటూరు నందు చేయించినందున అందుకు అయిన మెడికల్ బిల్లు రూ.1,25,067/-లు రియింబర్సుమెంటుగా ఇప్పించవలసినదిగా కోరినారు. దరిమిలా ఈ ఆఫీసు లేఖ ఆర్.సి. సి1-111195/2011, Dt.16-03-2011లో సదరు శ్రీ కె.వెంకటరమణ, సీనియర్ అసిస్టెంటు సమర్పించిన ఒరిజినల్ మెడికల్ బిల్లులను డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారికి పంపి స్క్రూటినీచేసి చెల్లించదగు మొత్తము తెలుపవలసినదిగా కోరడమైన దరిమిలా డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారు సదరు బిల్లులను స్క్రూటినీచేసి వారి లేఖ యల్.డిస్. నెం.13710(1)/MA-B/2011, ది.27-05-2011లో శ్రీమతి కోవెలమూడి వెంకట ప్రసూనాంబకు సర్జరీ నిమిత్తము అయిన ఖర్చు రూ.90,000/-లు చెల్లించవచ్చునని తెలిపినారు.

కనుక ఆంధ్రప్రదేశ్ I.M.A. రూల్స్ రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, ది.15.3.2005 మరియు జి.వో.యం.యస్. నెం.105, ది.9-4-2005 హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు వారి ఉత్తర్వుల ననుసరించి రూ.90,000/-లు (తొంభై వేల రూపాయలు మాత్రమే) శ్రీ కె.వెంకటరమణ, సీనియర్ అసిస్టెంటు వారికి మెడికల్ రియింబర్సుమెంటు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C1-111195 / 2011).

9/424- శ్రీ యస్.యస్.బి. సింగ్, ఆఫీసు సబార్డినేట్, కోడ్ నెం.3831 వారు ది.23-3-2011 నందు తన భార్య శ్రీమతి యస్.అంజలి గుండె జబ్బు వైద్యము నిమిత్తము హార్ట్ కేర్ హాస్పిటల్, సూర్యారావుపేట, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా ది.22-02-2011 నుండి ది.27-02-2011 వరకు హాస్పిటల్ నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.21,076/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.ఓ.సి. నెం.1542/G6-1, తేది.04-05-2011 నందు శ్రీ యస్.యస్.బి. సింగ్, ఆఫీసు సబార్డినేట్, కోడ్ నెం.3831 వారికి రూ.17,856/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.17,856/-లను (పదిహేడు వేల ఎనిమిది వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) మెడికల్ రియింబర్సుమెంటు క్రింద శ్రీ యస్.యస్.బి. సింగ్, ఆఫీసు సబార్డినేట్ కోడ్ నెం.3831 వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C7-113438 / 2011).

10/425- శ్రీ యన్.రాము, మరణించిన శానిటరీ ఇన్స్‌పెక్టర్ గారికి కిడ్నీలు ఇన్‌ఫెక్షన్ వచ్చినందుకు గాను చికిత్స నిమిత్తము రూ.2,43,258/- లకు లతా సూపర్ స్పెషాలిటి హస్పటల్ నందు ఖర్చు చేసినందున మెడికల్ రిఇంబర్సుమెంట్ కొరకు సదరు రసీదులు అఫీసుకు సమర్పించి ఉన్నరు.

సదరు రసీదులు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్, వారికి పంపగా వారు శ్రీ యన్.రాము, శానిటరి ఇన్స్‌పెక్టర్ గారి రసీదులు పరిశీలించి రూ.67,744/-, రూ.59,253/-, రూ.44,334/- (మొత్తము రూ.1,71,331/-)లు మంజూరు చేసినారు. కావున సదరు మొత్తము రూ.1,71,331/-లు మరణించిన శ్రీ యన్.రాము, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గారి భార్య శ్రీమతి ఎన్.వి. కుమారి గారికి చెల్లించుటకు గాను అనుమతి కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది
(Rc.F2 - 100176/2011).

11/426- శ్రీ కె. సైదులు, రిటైర్డు జూనియర్ అసిస్టెంట్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.2894/ఎం.సి./2205/, తేది: 21-03-2011 నందు ఈ దిగువ తెల్పిన కమ్యుటేషన్ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. కమ్యూటెడ్ వ్యాల్యూ రూ.2,85,385/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గాని, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.7,104/-ల నుండి రూ.2,845/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.4,263/-లు చెల్లించబడును.

కావున పై కమ్యూటెడ్ పింఛను లాభములను శ్రీ కె. సైదులు, రిటైర్డు జూనియర్ అసిస్టెంట్ వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి.11-153650 / 2010)

12/427- జిల్లా ఆడిట్ ఆఫీసరు, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.ఓ.సి. నెం.2890/ఎం.సి./288/, తేది: 17-06-2011 నందు శ్రీమతి తాడిశెట్టి సీతారావమ్మ, రిటైర్డు పి.హెచ్.వర్కరు వారికి కమ్యుటేషన్ పింఛను లాభములు ఈ క్రింది విధముగా నిర్ణయించినారు.

1. కమ్యూటెడ్ వ్యాల్యూ రూ.2,92,251/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గాని, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.7,450/-ల నుండి రూ.2,972/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.4,450/-లు చెల్లించబడును.

కావున పై కమ్యూటెడ్ పింఛను లాభములను శ్రీమతి తాడిశెట్టి సీతారావమ్మ, ది.30-6-2010న రిటైరైన పి.హెచ్.వర్కరు వారికి మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-149678 / 2010)

13/428- శ్రీ యం. గోవర్ధన రావు ది.28-02-2011న రిటైర్డు యం.ఎన్.ఓ.కు ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.2963/ఎం.సి./238/2010-11, తేది: 31-05-2011 నందు ఈ దిగువ తెల్పిన కమ్యుటేషన్ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. పింఛను నెలకు రూ.8,770/-లు చొప్పున ది.1-3-2011 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.3,76,118/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛను రూ.8,770/-లు పింఛనుదారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల వరకు లేదా ది.19-2-2016 వరకు ఆ తదుపరి రూ.5,262/-లు చొప్పున చెల్లించవలయును.

కావున సదరు పింఛను లాభములు శ్రీ యం. గోవర్ధన రావు కి మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-113360 / 2011)

14/429- శ్రీమతి నోమి పున్నమ్మ, చనిపోయిన పి.హెచ్. వర్కరు భర్త శ్రీ భూపతి యల్లారావుకు జిల్లా ఆడిట్ అధికారి వారి లేఖ నెం.2956/ఎం.సి./108/2010-11, తేది: 30-04-2011 నందు కుటుంబ పింఛను లాభములు యీ క్రింది విధముగా నిర్ణయించినారు.

1. మరణ గ్రాట్యూటీ రూ.3,01,175/-లు,
2. కుటుంబ పింఛను ది.28-6-2010 నుండి ది.27-6-2017 వరకు నెలకు రూ.7,850/-లు,
3. సాధారణ కుటుంబ పింఛను ది.28-6-2017 నుండి చనిపోవు వరకు నెలకు రూ.4,710/-లు.

కావున పై విధముగా కుటుంబ పింఛను లాభములు శ్రీ భూపతి యల్లారావుకు మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-108385 / 2011)

15/430- శ్రీమతి కె. సూర్య మహాలక్ష్మి, W/o. లేటు కె.కామేశ్వర రావు, మరణించిన సహాయ ఇంజనీర్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.2970/317/ఎం.సి./2011-12, తేది: 28-06-2011 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. మరణ పారితోషికము రూ.2,09,550/-లు ఒకే మొత్తముగాను,
2. కుటుంబ పింఛను రూ.11,825/-లు తేది: 23-3-2011 నుండి 7 సంవత్సరముల వరకు లేదా ది.25-1-2017 వరకు ఆ తదుపరి ది.27-1-2017 రూ.7,095/-లు చొప్పున చెల్లించవలయును.

కావున సదరు పింఛను లాభములను శ్రీమతి కె. సూర్య మహాలక్ష్మి, W/o. లేటు కె.కామేశ్వర రావు, మరణించిన సహాయ ఇంజనీర్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి.11-127100 / 2011)

16/431- శ్రీ ఎన్.ఆశీర్వాదం, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.2948/2209/ఎం.సి./2010-11, తేది: 28-03-2011 నందు ఈ దిగువ తెల్పిన వార్ధక్యము పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. వార్ధక్యము పింఛను రూ.9,820/-లు తేది: 1-03-2011 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.4,04,506/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛను రూ.9,820/-లు పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7 సంవత్సరముల వరకు లేదా ది.28-2-2018 వరకు ఆ తదుపరి ది.01-3-2018 నుండి రూ.6,375/-లు చొప్పున చెల్లించవలయును.

కావున సదరు వార్ధక్యము పింఛను లాభములను శ్రీ ఎన్.ఆశీర్వాదం, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి.11-107757 / 2011)

17/432- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.28-06-2011తో ముగియు కాలమునకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది. (ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

ఎజెండాలోని 17/432 వ అంశమునకు అనుబంధము:-

విజయవాడ నగరపాలక సంస్థ

ది. 28-06-2011వ తేదీతో ముగియు వారాంతమునకు జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ఆదాయ వ్యయాల స్టేట్‌మెంటు మరియు జమా ఖర్చుల వివరములు

| వివరములు | ప్రారంభ నిల్వ ది.12-06-2011 నుండి(రూ.) | ఆదాయము (రూ.) | మొత్తము (రూ.) | వ్యయము (రూ.) | అంత్య నిల్వలు ది: 28-6-2011 వరకు(రూ.) |
|---|---|---|---|---|---|
| 1) జనరల్ ఫండ్స్ | 14,68,673-00 | 4,74,04,019-00 | 4,88,72,692-00 | 4,82,60,269-00 | 6,12,423-00 |
| 2) విద్య ఫండ్స్ | 20,49,748 | 1,70,08,494-00 | 1,90,58,242-00 | 1,63,60,297-00 | 26,97,945-00 |
| 3) యల్.సి.యస్.ఫండ్స్ | 8,20,686-00 | - | 8,20,686-00 | - | 8,20,686-00 |
| 4) యం.పి.గ్రాంటు ఫండ్స్ | 5,27,935-00 | - | 5,27,935-00 | 64,431-00 | 4,63,504-00 |
| 5) యస్.జె.యస్.ఆర్.వై.ఫండ్స్ | 27681-00 | - | 27681-00 | - | 27,681-00 |
| 6) పావలా వడ్డీ | 35,01,500-00 | - | 35,01,500-00 | 3,50,432-00 | 31,51,068-00 |
| 7) బాలికా సమృద్ధి పథకము | 67,750 | - | 67,750 | - | 67,750-00 |
| 8) ఎస్క్రో ఎక్కౌంట్ | 10,806 | - | 10,806 | - | 10,806-00 |
| 9) ఎ.పి.యు.ఆర్.ఎం.ఎస్.పి., | 279 | - | 279 | - | 279-00 |
| 10) పి.ఎఫ్. అక్కౌంటు | 38,88,586 | 65,69,421-00 | 1,04,58,007-00 | 86,63,131-00 | 17,94,876-00 |
| 11) యు.జి.డి.అక్కౌంటు General | 5,70,001 | 25,90,053-00 | 31,60,054-00 | 24,00,000-00 | 7,60,054-00 |
| 12) 12th ఫైనాన్స్ సాలిడ్ వేస్ట్ | 68,713 | - | 68,713 | - | 68,713-00 |
| 13) WATER SUPPLY General | 2,15,386 | 1,27,348-00 | 3,42,734-00 | 2,00,000-00 | 1,42,734-00 |
| 14) WATER SUPPLY (JNNURM) 35.48 | 27,944 | - | 27,944 | - | 27,944-00 |
| 15) JNNURM U.G.D. | 4,80,350 | 2,95,57,585-00 | 3,00,37,935-00 | 2,95,57,585-00 | 4,80,350-00 |
| 16) JNNURM S.W. DRAINS 49.12 | 15,316 | 1,25,65,219-00 | 1,25,80,535-00 | 1,25,65,219-00 | 15,316-00 |
| 17) JNNURM BSUP (H) 258.74 | 96,885-00 | 16,84,59,598-00 | 16,84,59,598-00 | 16,83,62,713-00 | 96,885-00 |
| 18) JNNURM BSUP 3.70 | 28,847-00 | - | 28,847-00 | - | 28,847-00 |
| 19) JNNURM WATER SUPPLY UTILITY 72.31 | 42,389-00 | 3,29,74,187-00 | 3,30,16,576-00 | 3,29,74,187-00 | 42,389-00 |
| 20) JNNURM STP | 3,70,849-00 | - | 3,70,849-00 | - | 3,70,849-00 |
| 21) JNNURM BSUP, CIRCLE-II 59.83 | 25,552-00 | 1,43,60,739-00 | 1,43,86,291-00 | 1,43,60,739-00 | 25,552-00 |
| 22) JNNURM BSUP - CIRCLE-II & III 26.48 | 618-00 | 33,71,839-00 | 33,72,457-00 | 33,71,839-00 | 618-00 |
| 23) JNNURM BRTS 152.64 | 1,23,017-00 | 2,51,82,512-00 | 2,53,05,529-00 | 2,51,82,512-00 | 1,23,017-00 |
| 24) RAJEEV PALLEBATA | 15,79,405-00 | - | 15,79,405-00 | - | 15,79,405-00 |
| 25) JNNURM HOUSING, CIRCLE-I 190.88 | 5,49,138-00 | 2,53,90,595-00 | 2,59,39,733-00 | 2,53,90,595-00 | 5,49,138-00 |
| 26) REPAIRS TO VAMBAY COLONY 7.73 | - | - | - | - | - |
| 27) MUNICIPAL SOLID WASTE 58.05 | - | 39,47,468-00 | 39,47,468-00 | 39,47,468-00 | - |
| 28) RESTORATION OF ROADS 36.25 | - | 4,84,04,409-00 | 4,84,04,409-00 | 4,84,04,409-00 | - |
| 29) JAKKAMPUDI LAY-OUT | 1,92,60,538-00 | | 1,92,60,538-00 | | 1,92,60,538-00 |
| 30) NORTHERN PART OF VJA.CITY 178.15 | - | 8,02,68,623-00 | 8,02,68,623-00 | 8,02,68,623-01 | - |

**ది.12-6-2011 నుండి ది.28-06-2011తో ముగియు కాలమునకు జమా ఖర్చుల పట్టిక**

| | | |
|---|---|---|
| **జమలు** :- | | రూ. |
| పన్నులు | .. | 65,66,903-00 |
| ఇతర జమలు | .. | 2,01,37,116-00 |
| స్టాంపు డ్యూటీ | .. | 2,07,00,000-00 |
| మొత్తము : | | **4,74,04,019-00** |

| | | |
|---|---|---|
| **ఖర్చులు** :- | | **రూ.** |
| ఉద్యోగుల జీతములు | -- | 22,15,054-00 |
| ఆయిలు బిల్లులు | -- | 29,39,102-00 |
| హెల్త్ సెక్షన్ బిల్లులు | -- | 17,04,402-00 |
| ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లులు | -- | 1,40,629-00 |
| పి.హెచ్.వర్కర్ల జీతములు | -- | 1,47,98,174-00 |
| వెహికల్ హైర్ ఛార్జీలు | -- | 1,00,992-00 |
| వెహికల్స్ ఇన్స్యూరెన్స్ | -- | 1,89,667-00 |
| కాంట్రాక్టు లేబర్ బిల్లులు | -- | 31,79,684-00 |
| ఫోను బిల్లులు | -- | 2,069-00 |
| U.C.D. Section బిల్లులు | -- | 71,000-00 |
| టైమ్ స్కేల్ ఎన్.ఎమ్.ఆర్.ల జీతములు | -- | 4,64,135-00 |
| LTCC ఛార్జీలు | -- | 90,22,241-00 |
| రిటైర్డ్ ఉద్యోగుల ఎరన్డ్ లీవు | -- | 91,525-00 |
| డ్వాక్వా గ్రూపుల వేతనములు | -- | 96,25,941-00 |
| కాంట్రాక్టు ఉద్యోగుల వేతనములు | -- | 5,48,154-00 |
| సులభ సర్వీసు ఛార్జీలు | -- | 2,80,190-00 |
| ఇంజనీరింగు సెక్షను ' సి ' బిల్లులు | -- | 4,47,610-00 |
| రియల్ ఎనర్జీ చెల్లింపులు | -- | 9,93,010-00 |
| స్టేషనరీ బిల్లులు | -- | 20,282-00 |
| అడ్వర్‌టైజ్‌మెంట్ ఛార్జీలు | -- | 90,000-00 |
| పోస్టల్ స్టాంపులు కొనుగోలు | -- | 9,000-00 |
| పి.ఆర్.ఓ.సెక్షను బిల్లులు | -- | 23,792-00 |
| హౌసింగ్ ఎ.యి.గారికి అడ్వాన్సు | -- | 5,25,000-00 |
| కాంట్రాక్టర్ల IT, VAT చెల్లింపులు | -- | 4,85,211-00 |
| స్కూలు కంటింజెంట్ బిల్లులు | -- | 2,93,405-00 |
| **మొత్తము** : | -- | **4,82,60,269-00** |

సం./- అశోక్ మౌర్య ఏలూరి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

**పు ర ప రి పా ల నా శా ఖ**

శ్రీ అశోక్ మౌర్య ఏలూరి,
ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్ మరియు
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ,
వి జ య వా డ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

తేది: 08-07-2011

ఆర్యా,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘ సమావేశములు - తీర్మానములు- పంపుట - గురించి.

-:-

ది.07-07-2011న జరిగిన స్థాయీ సంఘ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

నకలు:- అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, కమీషనరు గారికి.

ది.07-07-2011న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు

1/416 - ర్యాటిఫై చేయటమైనది.

2/417 - ఆమోదించడమైనది.

3/418 - వాయిదా వేయటమైనది.

4/419 - ఆమోదించడమైనది.

5/420 నుండి 16/431 వరకు - ఆమోదించడమైనది.

17/432 - రికార్డు చేయడమైనది.

సం./- అశోక్ మౌర్య ఏలూరి,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- యస్.ఎ.యం. రిజ్వీ,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //